క్లుప్తంగా

ఆత్మీయ కలయిక



పామర్రులో సీఎం జగన్‌ను కలిసిన సందీప్

ఏలూరు (టూటౌన్): జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌ను లిడ్‌క్యాప్ డైరెక్టర్, పార్టీ చింతలపూడి నియోజకవర్గ నాయకులు సొంగా సందీప్ మర్యాదపూర్వకంగా కలిశారు. చింతలపూడి నియోజకవర్గ పరిస్థితులను సీఎం జగన్ తనను అడిగి తెలుసుకున్నారని, పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారని సందీప్ తెలిపారు.

ముత్యాలమ్మకు ముక్కుపుడక సమర్పణ



సురేష్, లక్ష్మి దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: స్థానిక ముత్యాలమ్మవారికి జంగారెడ్డిగూడెంకు చెందిన మద్దుల సురేష్, లక్ష్మి దంపతులు శుక్రవారం బంగారు ముక్కుపుడకను సమర్పించుకున్నారు. తొలుత ఆలయంలో అమ్మవారికి అర్చకుడు మిత్తిపాటి విశ్వనాథ్ శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీ కృష్ణకు దాతలు ముక్కుపుడకను అందజేశారు. వారికి అమ్మవారి చిత్రపటాన్ని అందించి వేద ఆశీర్వాదం అందించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం ప్రారంభం



స్వామి వారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

జంగారెడ్డిగూడెం రూరల్: జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ 15వ వార్షికోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, గోపూజ, తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం 5 గంటలకు స్వామి వారి శాంతి కల్యాణం నేత్ర పర్వంగా నిర్వహించారు. స్వామి వారి గ్రామోత్సవం శనివారం నిర్వహించనున్నట్టు ఆలయ శాశ్వత ధర్మకర్తలు కర్పూరం నాగరాజు తెలిపారు.

నూకాలమ్మవారికి ప్రత్యేక పూజలు



వెండి సమర్పిస్తున్న భక్తులు

జంగారెడ్డిగూడెం: స్థానిక నూకాలమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని విశేషంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారి రజత వస్త్రం తయారీకి మంత్రపూడి ఈశ్వర్, లక్ష్మి దంపతులు 10 తులాల వెండి, కాసుబోయిన శ్రీనివాసరావు, మౌనిక (బెంగళూరు)దంపతులు 10 తులాల వెండిని సమర్పించుకున్నట్టు ఆలయ చైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, నూకాంబిక సేవాబృందం సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్స్ వినతి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): విద్యుత్ శాఖ మీటర్ రీడర్స్‌కు పని దినాలు అమలు చేయాలని, ఎస్కో ఎకౌంటు ఓపెన్ చేయాలని కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ మీటర్ రీడర్స్ యూనియన్ శుక్రవారం ఏపీ ఈపీడీసీఎల్ ఏలూరు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ పి.సాల్మన్ రాజుకు వినతిపత్రం అందజేశారు. మార్చి ఒకటి నుంచి మీటర్ రీడర్స్‌కి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలోని పోలీస్‌శాఖలో పనిచేస్తోన్న సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఎస్పీ డి.మేరీ ప్రశాంతి అన్నారు. డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ సంక్షేమ దివస్‌ను శుక్రవారం నిర్వహించారు. జిల్లాలోని పోలీస్, ఏఆర్, హోంగార్డ్ సిబ్బంది నేరుగా జిల్లా ఎస్పీకి తమ సమస్యలను చెప్పుకున్నారు.

చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

వైఎస్సార్ సీపీ సమన్వయకర్త విజయరాజు



నాగిరెడ్డిగూడెంలో పార్టీ శ్రేణులతో సమన్వయకర్త విజయరాజు



చింతలపూడిలో వృద్ధునికి పింఛన్ అందిస్తున్న విజయరాజు

చింతలపూడి: చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నగర పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిగూడెం, ఎస్‌వీఎస్ కాలనీ, గాంధీనగర్, పాత చింతలపూడి, సమ్మెటవారి గూడెం, బోయగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రజలు, పార్టీ శ్రేణులతో పరిచయ సమావేశాలు నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ తనకు సమన్వయకర్తగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో చింతలపూడి నియోజకవర్గాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డికి ఇవ్వాలని ఇవ్వాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు. కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తాను స్థానికుడిని అవ్వడం వల్ల నియోజకవర్గంలోని సమస్యలపై అవగాహన ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఎంపీపీ బి.రాంబాబు నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, వైఎస్సార్ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి గంధం చంటి, పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, సచివాలయాల మండల కన్వీనర్ తల్లాబత్తుల శ్రీనివాసరావు, చింతంపల్లి సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు, యండపల్లి సర్పంచ్ యడ్ల మోహన్ రావు, ఎం కుమారి, ఎం దుర్గారావు, ఎం దిలీప్, వెంపా కృష్ణ, జి.రాజేష్ నాయుడు, ఎస్ కాంతారావు, రామరాజ్ నాయక్, కోట్లు, బోడ బాలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రచార కన్వీనర్ల నియామకం

కొయ్యలగూడెం: వైఎస్సార్ సీపీ కొయ్యలగూడెం మండల ప్రచార కన్వీనర్లను నియమించినట్టు ఆ పార్టీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఏఎంసీ డైరెక్టర్ తోట జయబాబు (సీతంపేట), మందపాటి రామకృష్ణ (సరిపల్లి), పసుపులేటి రాంబాబు (పొంగుటూరు సర్పంచ్), తేలే శ్రీను (మంగపతిదేవిపేట ఎంపీటీసీ), కట్టా రాము (కొయ్యలగూడెం), సోంగా రాకేష్ (కన్నాపురం)లను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సూచన మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆళ్ల నాని నియమించినట్టు పేర్కొన్నారు.

నేడు ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మి పర్యటన

బుట్టాయగూడెం: ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, తెల్లం రాజ్యలక్ష్మిలు బుట్టాయగూడెం మండలంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు తెలిపారు. ఉదయం 9 గంటలకు పులిరామన్నగూడెంలో రైతు భరోసా కేంద్రాన్ని, 10 గంటలకు కేఆర్‌పురంలోని హెల్త్ క్లినిక్, ఆర్‌బీకేను, 11 గంటలకు బుట్టాయగూడెం సచివాలయం-1 పరిధిలో సీసీ రోడ్లు, 12 గంటలకు దొరమామిడి ఆర్బీకే, సచివాలయాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు కండ్రికగూడెం సాయిబాబా గుడి నుంచి కొయ్యలగూడెం మండలం కన్నాపురం వరకు ఎన్నికల ప్రచార ర్యాలీని ప్రారంభిస్తారని తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేటి నుంచి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం

కొయ్యలగూడెం: వైఎస్సార్ సీపీ ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్, పోలవరం అసెంబ్లీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి ఎన్నికల ప్రచారం చేపడుతున్నట్టు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తెలిపారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు కన్నాపురం గ్రామంలోని గణేష్ సెంటర్ వద్ద పూజలు చేసి ప్రచారం ప్రారంభిస్తారని వివరించారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరు కావాలన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): యూనియన్ (ఆంధ్రా బ్యాంక్) గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు ఆ సంస్థ డైరెక్టర్ కె.శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్ (టైలరింగ్)లో యువతులకు 30 రోజులు, కంప్యూటర్ ట్యాలీ, ఎమ్మెస్ ఆఫీస్‌లో 30 రోజుల పాటు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. వివరాలకు సెల్ నెంబర్లు 99485 65256, 95027 23561లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

అభివృద్ధికి చిరునామాగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం



జంగారెడ్డిగూడెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం



వైస్ చైర్మన్ ముప్పిడి అంజిని సత్కరిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: అభివృద్ధి చిరునామాగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిలిచిందని మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి) అన్నారు. జంగారెడ్డిగూడెం 7వ సచివాలయం పరిధిలోని అశ్వారావుపేట రోడ్డు పప్పుల మిల్లు వీధిలో శుక్రవారం రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి ఆదేశాల మేరకు రూ.13 లక్షలతో సుమారు 145 మీటర్లు మేరా సీసీ రోడ్డు పనులు ప్రారంభించామన్నారు. 20 సంవత్సరాలు పైబడి ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకోలేదని చెప్పారు. మున్సిపల్ కౌన్సిల్ సహకారంతో పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా నిర్వహిస్తున్నామని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం సైతం తోడ్పాటును అందిస్తోందని తెలిపారు. ప్రజలకు మేలు చేసేలా పాలన అందిస్తోన్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, కఠారి వాసు, దొంతు మాదవ్, నాయకులు బత్తిన చిన్న, గూడపాటి రాధాకృష్ణ, చిప్పాడ వెంకన్న, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వైస్ చైర్మన్ అంజికి సత్కారం

సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు చేదోడుగా ఉంటున్న వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులను వార్డు ప్రజలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. 8వ వార్డు అంబేద్కర్ నగర్‌లో ఒక నూయ్యి సమస్యను పరిష్కరించి రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేసినందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. యూత్ సభ్యులు గంజి సహదేవుడు, నిట్ట నాగేశ్వరరావు, గంజి సిద్దియ్య, పంతగాని నాగభూషణం, కట్టురి వేణు, కట్టురి లక్ష్మణ్, కమిటీ అధ్యక్షులు జూన్, కొంగ సుధాకర్ పాల్గొన్నారు.

సొసైటీ నిధుల గల్లంతుపై నోటీసులు

కామవరపుకోట: కామవరపుకోట సొసైటీలో భారీ మొత్తంలో నిధులు గల్లంతైనట్టు ఆడిట్‌లో తేలినప్పటికీ, సొసైటీ పరిధిలోని కొందరికే నోటీసులు జారీ చేసినట్టు తెలుస్తోంది. సొసైటీ చైర్ పర్సన్, కార్యదర్శి కింది స్థాయి ఉద్యోగులకు రూ.4.60 కోట్లకు మాత్రమే నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. ప్రస్తుత చైర్‌పర్సన్, కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో గతంలో పనిచేసిన చైర్‌పర్సన్‌కు, కార్యదర్శికి, మరో ముగ్గురు ఉద్యోగులకు నోటీసులు అందాయని, వీటిపైన తగు చర్యలు తీసుకునేటందుకు మరో వారం పడుతుందని సమాచారం.

గెలుపు ఖాయం.. మెజార్టీకే కృషి



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కొయ్యలగూడెం: పోలవరం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపు బావుటా మరోసారి ఎగరబోతుందని, అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అత్యధిక మెజార్టీకే కృషి చేస్తున్నామని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, సచివాలయాల మండల కోఆర్డినేటర్ నూకల రాము మాట్లాడారు. 2019 ఎన్నికల్లో తెల్లం బాలరాజు జిల్లాలోని అత్యధికంగా 42 వేల ఓట్లతో విజయం సాధించారని, ఆయన భార్య రాజ్యలక్ష్మి 50 వేల ఓట్ల మెజారిటీ సాధించటం ఖాయమని అన్నారు. టీడీపీ, జనసేన పార్టీల అభ్యర్థులు ఎవరైనా తమకు ఒకటే అని, వారు ప్రత్యర్థులుగానే పోటీ చేస్తారని చెప్పారు. యువకుడు ప్రజ్ఞా వంతుడు అయిన కారుమూరి సునీల్ పార్లమెంటు అభ్యర్థిత్వాన్ని యువత గట్టిగా సమర్థిస్తోందని, అక్క, తమ్ముళ్ల (రాజ్యలక్ష్మి, సునీల్) విజయం ఖాయమని సునీల్ లక్ష ఓట్ల మెజార్టీతో రికార్డు తిరగ రాయబోతున్నారని తెలిపారు. టీడీపీ, జనసేన పొత్తులతో విసిగిపోయిన ఆయా పార్టీల ముఖ్యనేతలు తమతో సంప్రదిస్తున్నారని, వైఎస్సార్ సీపీలోకి ఎవరు వచ్చినా ఆహ్వానిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిడిపి రవి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దూలపల్లి కాంతారావు, సర్పంచుల చాంబర్ మండలాధ్యక్షుడు ఏలేటి చిన్న తుక్కయ్య, మారిశెట్టి శ్రీను, నిక్కర్ నాగేశ్వరరావు, ఘంటసాల సాయి, జి.మధు, చిటికెన నాగార్జున, తగరం ఆశీర్వాదం జినిగి కిషోర్, టి.దాసు, ఎస్ఎస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇళ్ల పట్టాల పంపిణీ



శ్రీనివాసపురంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ బాబ్జి



పుట్లగట్లగూడెంలో పట్టాలు పంపిణీ చేసిన పార్టీ మండల అధ్యక్షులు హరిబాబు

జంగారెడ్డిగూడెం రూరల్: అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, గృహాలు మంజూరు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాలను జెడ్పీటీసీ బాబ్జి, సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జె.తాతారావు పాల్గొన్నారు. పుట్లగట్లగూడెంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు చేతలు మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. గురవాయిగూడెంలో సర్పంచ్ గుబ్బల సత్యవేణి, ఎంపీటీసీ కొయ్య రమారెడ్డి చేతుల మీదుగా పట్టాలు లబ్ధిదారులకు అందజేశారు. పట్టెన్నపాలెంలో సర్పంచ్ పసుపులేటి రత్నకుమారి చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం



జంగారెడ్డిగూడెంలో పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల కోలాహలం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సంస్కృతం, తెలుగు పరీక్షలు నిర్వహించారు. సీసీ కెమేరాల పర్యవేక్షణలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల పాఠశాల, పద్మవతి మహిళా కళాశాల, శ్రీరామచంద్ర, సూర్య, విద్యావికాస్, త్రివేణీ, ఏపీఎస్‌డబ్ల్యూ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించారు. పట్టణంలో ఫ్లెయింగ్ స్క్వాడ్ పర్యటించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు.

చింతలపూడి పట్టణంలో..

చింతలపూడి : చింతలపూడిలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, సంస్కృత పరీక్షలు నిర్వహించారు. చింతలపూడిలోని రెండు పరీక్షా కేంద్రాల్లో 859 మంది విద్యార్థులకు 772 మంది పరీక్షలు రాయగా, 87 మంది గైర్హాజరయ్యారు. చింతలపూడిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

స్వర్ణమయ పథకానికి విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి విమానగోపుర స్వర్ణమయ పథకానికి తాడేపల్లిగూడెంకు చెందిన సీహెచ్‌వీడీ రాజేష్ శుక్రవారం రూ.2,00,101 విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. తొలుత రాజేష్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి, అమ్మవార్లను దర్శించారు. దాతకు ఆలయ సూపరింటెండెంట్ హయగ్రీవ విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

యూటీఎఫ్, ఐటీడీఏ విభాగం సమావేశం

జంగారెడ్డిగూడెం: యూటీఎఫ్ - ఐటీడీఏ విభాగం సమావేశం శుక్రవారం సాయంత్రం జంగారెడ్డిగూడెంలో యూటీఎఫ్ భవన్ నిర్వహించారు. అల్లాడి రాజు, యూటీఎఫ్ - ఐటీడీఏ విభాగం కన్వీనర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎంవీ శ్యాంబాబు మాట్లాడుతూ గత నెల 19న కౌన్సిలింగ్ ద్వారా ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఐటీడీఏ అధికారులు తక్షణమే ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఉత్తర్వులు ఇప్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని యూటీఎఫ్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



డిగ్రీ కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు



ఓటు నమోదుపై అవగాహన ర్యాలీనిర్వహిస్తున్న దృశ్యం

కామవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో, కళాశాల ఇన్‌చారజ్జ ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అధ్యక్షతన భారతదేశంలో ఓటర్ల ప్రవర్తన, ఓటు హక్కు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కె.హరిప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు కలిగి ఉండాలని, ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది వంటిదని, ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జి.శ్రీనివాసరావు, పొలిటికల్ సైన్స్ విభాగం అధ్యాపకుడు ధారావతు మల్లేష, వి.శ్రీనివాస్, ఎం.ఉషారాణి, కె.ఇందిరాకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

కుక్కునూరు: 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని కుక్కునూరు తహసీల్దార్ అచ్యుతాకుమారి పేర్కొన్నారు. శుక్రవారం స్వీప్ ఆధ్వర్యంలో ఓటు నమోదు కార్యక్రమంపై కుకునూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు రాజ్యాంగం సామాన్యుడి కల్పించిన ఆయుధమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ నరసింహారావు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి వీరాస్వామి, సెక్టోరియల్ అధికారి శేషగిరిరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఎంపీపీని పరామర్శించిన విజయరాజు



ఎంపీపీ వెంకటలక్ష్మిని పరామర్శిస్తున్న విజయరాజు, నాయకులు

లింగపాలెం : ఇటీవల అనారోగ్యానికి గురైన లింగపాలెం ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మిని నరసన్నపాలెంలో ఆమె ఇంటి వద్ద శుక్రవారం వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ మందలపు సాయిబాబా, రాష్ట్ర లెబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్‌బాబు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, మండల సచివాలయ కన్వీనర్ అన్నవనేని శాంతరావు, సర్పంచ్ చలగుళ్ల రవిబాబు, మండల పార్టీ నాయకులు రావికొండయ్య, బి.ప్రభాకరెడ్డి, మందలపు నర్సింహారావు తదితరులు పరామర్శించారు. ఎంపీపీ ఆరోగ్య పరిస్థితిని విజయరాజు అడగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

జంగారెడ్డిగూడెం రూరల్: యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని కొంగువారిగూడెం ఎర్రకాలువ జలాశయం వద్ద చోటు చేసుకుంది. టి.నరసాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామానికి చెందిన యువకుడు దిలీప్ శుక్రవారం సాయంత్రం కొంగువారిగూడెం ఎర్రకాలువ జలాశయంలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీనిని గమనించి జలాశయం సిబ్బంది వెంటనే యువకుడిని రక్షించి, లక్కవరం పోలీసులకు సమచారం అందించారు. పోలీసులు యువకుడిని మందలించి అతని తల్లికి అప్పగించారు. కుటుంబ సమస్యలు నేపథ్యంలో యువకుడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఉండవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌పై దాడికి ఖండన

జంగారెడ్డిగూడెం రూరల్: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీపై టీడీపీకి చెందిన వ్యక్తులు దాడికి పాల్పడటాన్ని జంగారెడ్డిగూడెం మండలం అక్కంపేట ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు ఒక ప్రకటనలో ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా శిక్షించాలని సర్పంచ్ పారేపల్లి నాగేంద్రకుమార్, ఉప సర్పంచ్ వింజమూరి కిరణ్ కిషోర్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బాలం బుజ్జి డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కనుమరుగవుతుందనే భయంతో ప్రజా సంక్షేమానికి పాల్పడే ప్రజాప్రతినిధులపై దాడులు పాల్పడుతూ వికృత చేష్టలకు టీడీపీ కార్యకర్తలు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి వితరణ



బాధిత కుటుంబానికి నగదు, నిత్యావసర సరుకులు అందిస్తున్న దృశ్యం

టి.నరసాపురం: మర్రిగూడెంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు రూ.5 వేలు సాయం శుక్రవారం అందజేశారు. మర్రిగూడెం గ్రామానికి చెందిన కురసం చంద్రావతి భర్త వెంకటేశ్వరరావుకు చెందిన తాటాకిల్లు గురువారం సాయంత్రం అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ.4 లక్షలు విలువైన నగదు, బంగారు, వెండి ఆభరణాలు, ఇంటి పత్రాలు, పొలం దస్తావేజులు కాలిబూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ సూరిబాబు వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులతో కలిసి బాధితులను పరామర్శించి, ఆర్థిక సాయంతోపాటు వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, దుస్తులు అందజేశారు. ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని, ప్రభుత్వం తరుపున వచ్చే అన్ని సౌకర్యాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ ఇల్లు మంజూరుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దారబోయిన లక్ష్మీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ సోయం బిందు, వైఎస్సార్ సీపీ ఎస్టీసెల్ రాష్ట్ర కన్వీనర్ కురసం నిరీక్షణరావు, పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.